క్లుప్తంగా

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మెగా సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లో దాగియున్న ప్రతిభను వెలికి తీయడానికి టోర్నమెంట్స్ ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, జెడ్పీటీసీ కోట పుష్పలతమల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ కె.భూపాల్‌రెడ్డి, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్, టోర్నమెంట్ నిర్వాహకుడు కొమ్ము శ్యామ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు చేపట్టాలి



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం గ్రామం నుంచి లక్ష్మీదేవిగూడెం గ్రామం గుండా బ్రాహ్మణపల్లి మీదుగా యర్రబెల్లితండా వరకు రోడ్డు పనులను చేపట్టాలని సర్పంచ్ ధర్మా బస్వారెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీబీనగర్‌లో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జంగారెడ్డి, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

పాఠశాల వెళ్లే దారిని కొనసాగించాలని ధర్నా

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల దారిని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ మండలకార్యదర్శి సాయినాథ్ మాట్లాడుతూ పాఠశాలకు చెందిన గేట్‌ను తొలగించి దారిని అక్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచాల మధు, పరమేశ్వర్, శివకుమార్, గణేశ్, నందు తదితరులు పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రగతి శీల యువజన సంఘం నాయకులు కోరారు. ఈమేరకు మెడికల్ ఆఫీసర్ వంశీకృష్ణకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఎలగందుల సిద్దులు, నాగరాజు, నాయకులు కోలా క్రాంతి, పంజాల మురళి, వడ్డేపల్లి సాయి కిరణ్ తదితరులున్నారు.

ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



పార్టీ కండువా కప్పుతున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. తుర్కపల్లి మండలం సంగ్యతండాకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నివాసంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ చేరిన వారిలో ముల్కపల్లి మాజీ ఎంపీటీసీ నూనావత్ ఊమ్లా నాయక్, మాజీ సర్పంచ్ భూక్య మీట్యా నాయక్, నూనావత్ శంకర్ నాయక్, భీమ్లా నాయక్, జాలియా నాయక్, దేవుల, సోమ్లా, సీతారాం ఉన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, శంకర్ నాయక్, భాస్కర్ రెడ్డి, వెంకటేష్, ఎంపీటీసీ మోహన్ బాబు, పట్టు నా యక్, రఘు, వెంకటేష్, ఉప సర్పంచ్ వెంకటేష్ పాల్గొన్నారు.

మోటారు సైకిళ్లు పంపిణీ చేయాలని వినతి

రామన్నపేట : భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లను పంపిణీ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్ల సాధన కోసం భవన నిర్మాణ కార్మికులు గురువారం రామన్నపేట సహాయ కార్మికశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు, మల్లేశ్, నర్సింహ, క్రిష్ణ, మారయ్య, నగేశ్, మైశయ్య పాల్గొన్నారు.

లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేత

యాదగిరిగుట్ట: నియోజకవర్గవ్యాప్తంగా ప్రభుత్వవిప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సహకారంతో యువకులకు నిర్వహించిన ఉచిత లైసెన్స్ మేళాలో దరఖాస్తు చేసుకున్న వారిలో పలువురికి వచ్చిన లెర్నింగ్ లైసెన్స్‌లను గురువారం బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కోనాపురం రాజు, సదా ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వారిదే పెత్తనం!

భువనగిరి మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల హవా

- ఏళ్ల తరబడి ఒకే విభాగంలో తిష్ట
- అక్రమాలకు పాల్పడుతున్న వైనం
- రాజకీయ బలం, ఉన్నతాధికారుల మద్దతు



భువనగిరిటౌన్ : వాళ్లు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు. కొలువు తాత్కాలికమైనా.. ఆ శాఖల్లో వాళ్లే పవర్‌ఫుల్. అన్నీ తామై పెత్తనం చెలాయిస్తున్నారు. ఫైళ్ల నిర్వహణ, బిల్లులు తదితర విషయాల్లో అక్రమాలకు పాల్పడుతున్నారని, తమ సంబంధికులకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏళ్ల తరబడి స్థానికంగా పాతుకుపోయి ఉండటం.. రాజకీయ బలం, ఉన్నతాధికారుల మద్దతే దీనికి కారణమన్న విమర్శలున్నాయి. భువనగిరి మున్సిపాలిటీలోని టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగంలో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది.

ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఇలా..

టౌన్ ప్లానింగ్ విభాగంలో టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్, అటెండర్‌తో పాటు మరికొందరు సిబ్బంది ఉన్నారు. వీరిలో అటెండర్ స్థాయి ఉద్యోగి 20 ఏళ్లుగా ఒకే విభాగంలో ఉంటున్నాడు. ఇంజనీరింగ్ విభాగంలో 8 మంది వరకు, శానిటేషన్‌లో ఐదుగురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారు. వీరిలో ఎన్‌ఎమ్మార్ 12 ఏళ్లుగా, శానిటేషన్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ ఐదేళ్లుగా ఒకే చోట పని చేస్తున్నారు. వీరితో పాటు మరికొందరు సంవత్సరాలుగా ఒకే చోట తిష్టవేశారు. ఆయా విభాగాలకు హెచ్‌ఓడీలకు ఉన్నప్పటికీ పనులన్నీ క్షేత్ర స్థాయి సిబ్బందే చూస్తున్నారు. ఉన్నతాధికారులు స్థానికంగా ఉండకుండా హైదరాబాద్, నల్లగొండ నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. వీరు కూడా ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి. దీంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అన్నీ తామై నడిపిస్తున్నారన్న విమర్శలున్నాయి. అంతేకాకుండా ఉన్నతాధికారులను బస్టాండ్, రైల్వే స్టేషన్‌కు వెళ్లి ఉదయం తీసుకురావడం, సాయంత్రం దించిరావడం కూడా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులే చూసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో సంబంధిత విభాగాల్లో వారిదే హవా నడుస్తోంది. పనులను పర్యవేక్షించకుండానే వారికి అనుకూలంగా ఉన్న వారికి బిల్లులు మంజూరు చేస్తున్నారని, ఫైళ్లను క్లియర్ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో ఈ వ్యవహారం ఎక్కువగా నడుస్తోంది.

బదిలీతోనే ప్రక్షాళన!

క్షేత్ర సిబ్బందిని సైతం ప్రతి రెండు, మూడేళ్లకోసారి అంతర్గత బదిలీలు చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఆర్థిక లావాదేవీలు అధికంగా నడిచే విభాగాల్లో ఈ నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలి. కానీ, అవేమీ అమలుకు నోచడం లేదు. ఒకే చోట ఏళ్ల తరబడి తిష్టవేసి ఆ శాఖ ఉన్నతాధికారులను సైతం తమ మాట వినేలా చేసుకుంటున్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్న రాయిూజ్‌పై భువనగిరికి చెందిన వడిచర్ల శరత్‌కుమార్ ఇటీవల గత కలెక్టర్ పమేలా సత్పతికి ఫిర్యాదు చేశారు. రాయిూజ్ ఒకే విభాగంలో 36 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నాడని, స్థానికుడు కావడం, తనకున్న పరిచయాలను ఆసరాగా చేసుకొని అక్రమాలకు పాల్పడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అతన్ని ప్రస్తుతం పని చేస్తున్న విభాగం నుంచి మార్చాలని కోరారు.అదే విధంగా టీపీఎస్‌గా పదేళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్న అధికారిని కూడా బదిలీ చేయాలని కోరారు. ఇంకా పట్టణానికి చెందిన ఎంతోమంది ఉద్యోగులపై ఫిర్యాదు చేసిన సందర్భాలున్నాయి.

మార్పులు, చేర్పులు చేస్తాం

భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో కొందరు ఉద్యోగులు ఒకే విభాగంలో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నారన్న విషయం ఇప్పటి వరకు నా దృష్టికి రాలేదు. అధికారులు చాలామంది మారి కొత్తవారు వచ్చారు. కానీ, క్షేత్రస్థాయి సిబ్బందిపై అవగాహన లేదు. ఒకే విభాగంలో చాలా ఏళ్లుగా పని చేస్తున్న వారిని మారుస్తాం.

–బి.నాగిరెడ్డి, కమిషనర్, భువనగిరి

ప్రజలంతా బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

రామన్నపేట : ప్రజలంతా బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం మండలంలోని నిధానపల్లి, బోగారం, ఇంద్రపాలనగరం గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి పల్లెను స్వంత గ్రామంగా భావించి కోటి రూపాయలకు పైగా నిధులతో అభివృద్ధి చేశానన్నారు. గ్రామాల అభివృద్ధిని పట్టించుకోని నాయకులకు ఓట్లు అడిగే అర్హతలేదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను మూడోసారి అధికారంలోకి తీసుకువస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నార్మాక్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సర్పంచ్‌లు గుత్తా నర్సింహారెడ్డి, అంతటి పద్మ, కాటెపల్లి సిద్దమ్మ, ఎడ్ల మహేందర్ రెడ్డి, రేఖ యాదయ్య, కోళ్ల స్వామి, ఎంపీటీసీ గోగు పద్మ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్‌వైస్‌చైర్మెన్ కమ్మంపాటి శ్రీనివాస్, బీఆర్‌ఎస్‌పార్టీ మండలఅధ్యక్ష కార్యదర్శులు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, నాయకులు కదారి స్వామియాదవ్, గర్దాసు విక్రం, మొగులయ్య, రమేష్, రాములు, రమేష్, లక్ష్మన్, ఆంజనేయులు, కొండ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

బీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలి

- కాంగ్రెస్ నాయకుడు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్

భువనగిరి : అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం నుంచి బీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ కోరారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి నుంచి తనకు అవకాశం కల్పిస్తారనే నమ్మకం ఉందన్నారు. పార్టీ గెలుపునకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో గాంధీభవన్ తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వల్లందాస్ ఆదినారాయణ, వనం కృష్ణ, శ్రీనివాస్‌చారి, ఎడ్ల శ్రీనివాస్, కోట మహేందర్, చుక్క స్వామి, తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, ఎర్ర శ్రీరాములు, మహేష్ నాయక్, మైలారం వెంకటేష్, అంజనేయులు, రసూల్, పండునాయక్, గంగాదేవి రవి, సత్యనారాయణ, నగేష్, రాజు, రమేష్, నర్సింహ్మా, సాయి, సురేష్‌రెడ్డి, అశోక్, మురళీ, బాలరాజ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అడ్డగూడూరు : అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం మండల పరిధిలోని కంచనపల్లి గ్రామలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బునాదిగాని కాల్వ ద్వారా అడ్డగూడూరు, మోత్కూర్ మండలాలకు త్వరలో గోదావరి జాలలు అందజేస్తామన్నారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు సీపీఐ, కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జ్యోతి విష్ణువర్ధన్‌రెడ్డి, బాలెంల త్రివేణి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, వైస్ ఎంపీపీ దైద పురుషోత్తం రెడ్డి, తహసీల్దార్ శేగిరిరావు, ఎంపీడీఓ చంద్రమౌళి, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సత్యం గౌడ్, వెంకట్ రెడ్డి, జహంగీర్, అంజయ్య పాల్గొన్నారు.



మోత్కూరు : చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌దే విజయం

మోత్కూరు : రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌దే విజయమని ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. గురువారం మున్సిపాలిటీతో పాటు మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన 1077మంది దివ్యాంగులకు రూ.4016 పింఛన్ల పెంపు ప్రొసిడింగ్ కాపీలను, 93 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం అందించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, ఇన్‌చార్జ్ డీఆర్‌డీఓ నాగిరెడ్డి, జెడ్పీటీసీలు గోరుపల్లి శారద, శ్రీరాముల జ్యోతి అయోధ్య, ఎంపీపీలు రచ్చ కల్పన, దర్శనాల అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, సింగిల్‌విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, కొండా సోంమల్లు, తీపిరెడ్డి మేఘారెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు గుర్రం కవిత, పురుగుల వెంకన్న, కూరెళ్ల కుమారస్వామి, రమేష్, కళ్యాణ్‌చక్రవర్తి, శ్రీను, గజ్జి మల్లేష్, ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం

బొమ్మలరామారం : డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే ఎమ్మెల్యే చంద్రు కేలమాని అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లి బీజేపీని బలోపేతం చేయాలన్నారు. బీఆర్‌ఎస్ కాంగ్రెస్ ఒక్కటేనన్నారు. అధికారమే ధ్యేయంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ ఉచిత పథకాల ముసుగులో మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసే కుట్ర చేస్తుందన్నారు. బీజేపి అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, సుదగాని హరిశంకర్ గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, రంగారామాగౌడ్, కొలను చంద్రశేఖర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, కృష్ణాగౌడ్, ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి,రవిశంకర్, రవీందర్ రెడ్డి, రాజు గౌడ్, మహేష్‌గౌడ్, గణేష్ పాల్గొన్నారు.

మునుగోడులో కాషాయ జెండా ఎగరేయాలి

చౌటుప్పల్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడులో కాషాయ జెండా ఎగిరేయాలని బీజేపీ కర్ణాటక రాష్ట్ర విజయపురి ఎమ్మెల్యే బసవగౌడ పాటిల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని దామెర గ్రామంలో చౌటుప్పల్, నారాయణపురం మండలాల ప్రవాస్ యోజన సమావేశం నిర్వహించారు. భూత్, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి వారు తామే అభ్యర్థిగా భావించి పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. బీజేపీ బలోపేతాన్ని అడ్డుకునేందుకు బీఆర్‌ఎస్ పార్టీ కుట్రలు చేస్తుందన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన సీఎం కేసీఆర్ మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయంపైనే ఆధారపడి పాలన చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు రిక్కల సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, పబ్బు రాజుగౌడ్, ఊబ్బు వెంకటయ్య, బాతరాజు సత్యం, దాసోజు భిక్షమాచారి, కొయ్యడ సైదులు, మొగుదాల రమేష్, సూరపల్లి శివాజీ, ఊడుగు వెంకటేశం, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, అర్థ వెంకట్‌రెడ్డి, కైరంకొండ అశోక్, రఘు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : సమావేశంలో మాట్లాడుతున్న బసవగౌడ పాటిల్



బొమ్మలరామారం : సమావేశంలో మాట్లాడుతున్న చంద్రు కేలమాని

చంద్రయాన్-3 విజయవంతంపై హర్షం



ఆత్మకూరు(ఎం) : మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు



ఆలేరు రూరల్ : ఇస్రో ఆకారంలో కూర్చున్న ఉన్నత పాఠశాల విద్యార్థులు

ఆత్మకూరు(ఎం): ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ నేతాజీ యువజన మండలి, బ్రిలియంట్ స్కూల్, సరస్వతి విద్యాలయాల ఆధ్వర్యంలో నేతాజీ విగ్రహం వద్ద గురువారం మానవహారంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు శ్యంతన్‌రాజు, ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళికృష్ణ, ప్రిన్సిపాల్‌లు పంజాల నర్సయ్య, పావని కోటేశ్వరి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని గౌతమి హైస్కూల్ ఆధ్వర్యంలో చంద్రయాన్ 3 మిషన్ విజయవంతమైనందుకు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం విద్యార్థులు జాతీయజెండాలతో బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాంటెండెంట్ రావుల జంగయ్య మాట్లాడుతూ అంతరిక్ష చరిత్రలో ఇదొక అద్భుత ఘట్టమన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : చంద్రయాన్-3 విజయవంతంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాల మైదానంలో ఎన్సీసీ క్యాడెట్, విద్యార్థులతో ఇస్రో అనేఅక్షరాలతో కూర్చుని ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఆలేరు ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్ , ఉపాధ్యాయులు, మురళి, సోమరాజు, సాంబశివ, నవీన్, దూడల వెంకటేష్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: చంద్రయాన్-3 విజయవంతం కావడంపై ఎంపీపీ చీర శ్రీశైలం, సర్పంచ్ బీమగాని రాములు గురువారం హర్షం వ్యక్తం చేశారు. చంద్రయాన్ -3 ప్రాజెక్టులో జీఎస్ఎల్‌వీ బూస్టర్‌లను తయారుచేసిన పెద్దకందుకూరు ప్రీమియర్ పరిశ్రమ యాజమాన్యం, పీఈఎల్ ఉద్యోగుల పా త్ర మరవలేనిన్నారు.ప్రపంచానికి గర్వకారణంగా తమ దేశాన్ని నిలిపినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

రైల్వే అండర్ పాస్ పనులు పూర్తి చేయాలి



రైల్వే అండర్‌పాస్‌ను పరిశీలిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణంలోని అర్బన్ కాలనీ నిలిచిపోయిన రైల్వే అండర్ పాస్ పనులు పూర్తి చేయాలని సీపీఐ కార్యావర్గ సభ్యుడు ఏశాల అశోక్ డిమాండ్ చేశారు. భువనగిరి, అర్బన్ కాలనీలోని రైల్వే అండర్‌పాస్‌ను గురువారం ఆయన పరిశీలించారు. టికెట్ వచ్చిన సంబరాల్లో ఉన్న ఎమ్మెల్యే ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నిలిచిన పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు వెంటనే ప్రారంభించి ప్రజలకు మేలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, అభిలాష్, మల్లేశం, వెంకట్ రెడ్డి, పద్మ, బంధ్రా లావణ్య పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

భువనగిరి : సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు అన్నారు. టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత నమోదు కార్యక్రమం గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యా, ఉపాధ్యాయరంగ సమస్య ల పరిష్కారం కోసం టీఎస్ యూటీఎఫ్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి రాజగోపాల్, గోపాలకృష్ణ, వెంకటేశం, మండల కమిటి అధ్యక్ష, కార్యదర్శులు పులిపాటి మురళి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు

గుండాల: ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందాలని కోరుతూ గురువారం గుండాల మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎండీ ఖలీల్, గిరికత్తుల శ్రీను, యాదగిరి, బాల్‌రెడ్డి, అబ్బాస్, శోభన్‌బాబు, సోమిరెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో మరోసారి విజయం సాధిస్తా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్ : మునుగోడులో మరోసారి విజయం సాధిస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన తరువాత గురువారం మొదటిసారిగా నియోజకవర్గ పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయన మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని శ్రీఆంథోల్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడే ప్రచార రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వందలాది కార్ల కాన్వాయితో ర్యాలీగా మునుగోడు మండల కేంద్రానికి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తనపై ఎంతో నమ్మకంతో మునుగోడు నుంచి 4పర్యాయాలు అవకాశం ఇచ్చారన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలంటే బీఆర్‌ఎస్ గెలుపుతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, నారాయణపురం జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, బీఆర్‌ఎస్ మండల, మున్సి పల్ అధ్యక్షులు గిర్కటి నిరంజన్‌గౌడ్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు ఎలువర్తి యాదగిరి, మునగాల ప్రభాకర్‌రెడ్డి, చౌట వేణుగోపాల్, రిక్కల ఇందిరసత్తిరెడ్డి, గుర్రం కొండల్, సుర్వి యాదయ్య, కౌన్సిలర్లు ఎండీ. బాబాషరీఫ్, బండమీది మల్లేష్, లింగస్వామి, సుల్తాన్ రాజు, పరమేష్, బాలకృష్ణ, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, మాధవరెడ్డి, నవీన్‌రెడ్డి, శ్రీని వాస్, బీమిడి రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, శేఖర్, నాగరాజు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

తహసీల్దార్‌కు సన్మానం

భువనగిరి : వలిగొండ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డిని గురువారం దళిత సంఘాల నాయకులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో దుబ్బ రామకృష్ణ, దుబ్బ దానయ్య, కందుల అంజయ్య, రాపోలు పవన్ కుమార్, వెంకటేశం పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆడెపు అండాలును గురువారం మండల రేషన్ డీలర్ల సంఘం నాయకులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్లు ఏలూరి వెంకటేశ్వర్లు, జిల్లి సత్యనారాయణ, యాదగిరి, అయిలయ్య, బచ్చు రమేష్, చెరుకు శ్రీనువాస్, సుధాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు..

మోత్కూరు : ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు మూడవసారి తుంగతుర్తి ఎమ్మెల్యేగా టికెట్ రావడాన్ని అభినందిస్తూ మోత్కూరు మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు గురువారం ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడేఎస్.ఎన్.చారి, దబ్బెటి సోంబాబు, నర్సిరెడ్డి, గుంటి అయిలయ్య, వెంకన్న, అనిల్, రమేష్ గౌడ్, అవిశెట్టి యాదగిరి, సురేష్, నర్సింగరావు, వెంకన్న,నాగరాజు, కూరెళ్ల విష్ణు, రాములు, ఎం.డి.షాకీర్, వారాల నరేష్, వారాల రాకేష్, రాజేష్ గౌడ్, సాయి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండలంలోని సదర్శాపురం గ్రామానికి చెందిన తీగల మైసయ్య ఇటీవల మృతి చెందారు. ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజు గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 4వేల ఆర్థికసాయం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఇదే గ్రామానికి చెందిన తుంగపాటి రాంబాబుకు రూ.4 వేలు, తీగల సోమయ్యకు రూ.2 వేలు అందించారు. ఇల్లు కూలిపోయి నిరాశ్రయుడైన పనకబండ గ్రామానికి చెందిన గురజాల వీరస్వామికి రూ.4 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు గనగాని నరసింహ గౌడ్, పోచం ఉపేందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

భూదాన్‌పోచంపల్లి : భారతదేశ స్వాతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 26న ప్రతి గ్రామ పంచాయతీలలో 750 మొక్కలు నాటాలని ఎంపీడీఓ బాలశంకర్ అన్నారు. గురువారం మండలంలోని జిబ్లక్‌పల్లి, దోతిగూడెం, అంతమ్మగూడెం, కనుముకుల, భీమనపల్లి, దంతూర్ గ్రామాలలో మొక్కలు నాటే ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మాజిద్, ఈజీఎస్ ఏపీఓ కృష్ణమూర్తి, టీఏ కృష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు లింగస్వామి, పగిళ్ల స్వప్నరాంరెడ్డి, వస్పరి పారిజాత మహేశ్, కోట అంజిరెడ్డి, కంటి రాములు, దోటి కుమార్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం): బీజేపీ యువ మోర్చా మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పిక్క పరుశరాములు(టి. రేపాక), మహిళా మోర్చా కమిటీ మండల అధ్యక్షురాలిగా ఎడ్ల అనిత (లింగరాజుపల్లి)ను నియమిస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి గురువారం నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి, నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, రవీందర్, కుమారస్వామి, నరేష్, శివలింగం, ఉప్పలయ్య పాల్గొన్నారు.

మోతీరాంతండాలో పశు వైద్యశిబిరం


తుర్కపల్లి: మండలంలోని మోతీరాంతండాలో గురువారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి నల్లగొండ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బిచ్చునాయక్, మండల పశు వైద్యాధికారి శ్రీనివాస్‌రావు, డాక్టర్ జనార్దన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీజీ ప్రవేశ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

భువనగిరి : ఓయూ ప్రకటించిన పీజీ ఎంట్రెన్స్ ఫలితాలలో పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ర్యాంకులు సాధించారు. జియాలజీ సబ్జెక్టులో శెట్టి మాదురి 24, కీసన స్నేహ 59, గుండెబోయిన రేణుక 91, కెమిస్ట్రి సబ్జెక్టులో కల్పన 127వ ర్యాంకు సాధించారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి సన్మానించారు.

రామన్నపేట : కామన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2023-24లో రామన్నపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు ప్రిన్సిపాల్ వి.శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్సీ ఫిజిక్స్‌లో కె.నీరజ రాష్ట్రస్థాయిలో 111వ ర్యాంకు, కె.ప్రియాంక 192వ ర్యాంకు, వి.సాయిప్రియ 380వ ర్యాంకును, ఎంఎస్సి బాటనీలో కె.అంబిక 100వ, ఎంఎస్సీ కెమిస్ట్రీ కె.నిఖిల్ 602వ ర్యాంకు, ఎంఎస్సీ జువాలజీలో ఎస్.నవ్య 606వ ర్యాంకు, ఎంకామ్‌లో జగదీశ్వర్ 1664వ ర్యాంకును సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులను అభినందించారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

భువనగిరి : అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు. ఇంటి స్థలం ఉండి నిర్మించుకోవడానికి రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. అనంతరం పోలీసులు బీజేపీ నాయకులను అరెస్టు చేసి పట్టణ పోలీస్ స్టేషన్ తరలించి అనంతరం వదిలిపెట్టారు. కార్యక్రమంలో బీజేవైఎం జోన్ ఇంచార్జి పట్నం కపిల్, పట్టణ ఉపాధ్యక్షుడు కృష్ణాచారి, గౌలికార్ కిషన్, ఉషా కిరణ్, రాజు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం): సెప్టెంబర్ 3న సరూర్‌నగర్‌లో నిర్వహించనున్న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట ఎలగందుల మహేష్, యాదగిరి, ఉదయ్, సుల్తాన్ పురుషోత్తం, గోవర్ధన్ పాల్గొన్నారు.